RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 29 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | ఆదివారం 3-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి

R N I No. APTEL/2012/53127

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



# ఉద్యోగులకు నాలుగు వరాలు

- పీఆర్సీపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు, 100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు
- వేతన సవరణపై పీఆర్సీ నివేదికను వెంటనే ఇవ్వాలని ఆదేశాలు
- ప్రభుత్వ నిర్ణయాలతో మే 5న తలపెట్టిన ధర్నాను విరమించుకున్న ఉద్యోగ సంఘాలు
- ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని స్పష్టం చేసిన సీఎం

**హైదరాబాద్** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు కీలకమైన శుభవార్తలు చెప్పారు. ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో శనివారం జరిగిన సమావేశంలో వారి దీర్ఘకాలిక డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. ఈ నిర్ణయాలతో సంతృప్తి చెందిన ఉద్యోగ సంఘాలు, మే 5న తలపెట్టిన ధర్నాతో పాటు ఇతర నిరసన కార్యక్రమాలను విరమించుకుంటున్నట్లు ప్రకటించాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ఉద్యోగుల సేవలను సీఎం ఈ సందర్భంగా అభినందించారు. ఉద్యోగులందరికీ ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలన్న ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, జూన్ 1వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసి కార్డులు అందజేస్తుందని స్పష్టం చేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే 100 రోజుల్లో రూ.6,000 కోట్లను విడుదల చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ నిధులను ఏ ప్రాధాన్యతా క్రమంలో ఎవరికి ముందుగా చెల్లించాలనే నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలకే వదిలివేస్తున్నట్లు ఆయన తెలపడం విశేషం. ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ (పీఆర్సీ) అంశంపైనా సీఎం స్పష్టత ఇచ్చారు. పీఆర్సీ నివేదికను తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత కమిషన్‌ను ఆదేశించారు. నివేదిక అందిన వెంటనే జీతాల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఇందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 67,760 ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతర సంప్రదింపుల ప్రక్రియను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఇకపై ప్రతి రెండు నెలలకోసారి ఉద్యోగ సంఘాలు సమావేశమై, తమ సమస్యలు, ఆందోళనలపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు. "ఇది ఉద్యోగ స్నేహపూర్వక ప్రభుత్వం, మీ సమస్యలను పరిష్కరించాల్సిన

2లో..



# బతుకమ్మకుంట ముమ్మాటికీ చెరువే

## - రూ.18,000 కోట్ల విలువైన భూమి రికవరీ

**హైదరాబాద్** హైడ్రా చేపట్టిన చర్యల ద్వారా ఇప్పటివరకూ 2 వేలకు పైగా ఎకరాల ప్రభుత్వ భూమిని రికవరీ చేయగా వాటి విలువ రూ.18000 కోట్లకు పైగా ఉంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని హైడ్రా కమిషనర్ తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి ఎడ్ల సుధాకర్ అనే వ్యక్తికి 1986 నాటి అన్‌రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే అది చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు. గతంలో సుధాకర్ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా అతడు పొజిషన్‌లో లేడని పేర్కొంది. కోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్కడ ఉన్న బోర్డులు, ఇతర నిర్మాణాలను తొలగించామని రంగనాథ్ వివరించారు. సుధాకర్ అక్కడ అసలు చెరువే లేదని వాదిస్తున్నారని, కానీ అందులో ఏమాత్రం నిజం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కొట్టిపారేశారు. 1975లో ఇరిగేషన్ రికార్డుల్లో కుంటగా పేర్కొన్న ఆధారాలను చూపించారు. సర్వే నంబరు 563/1 లో 9.19 ఎకరాల వరకూ చెరువున్నట్టు రెవెన్యూ, జీహెచ్ ఎంసీ రికార్డులు ఉన్నాయని తెలిపారు. ఆ చెరువుకు కట్ట 563/2 సర్వే నంబరులో 6 గుంటల మేర మాసాన్

2లో..

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు

## - ప్రజలు మరో 20 ఏళ్లు ఓటు వేయరు

- రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతి బాగా పెరిగిపోయిందని ఆరోపణ
- కాంగ్రెస్ అరాచకాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని మండిపాటు
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్న కేటీఆర్



**హైదరాబాద్** కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలు, అవినీతి, కుంభకోణాలను చూసి ప్రజలు మరో ఇరవై ఏళ్లు ఆ పార్టీకి ఓటు వేయరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిందని, ఇప్పుడు చేతులెత్తేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలు చూసిన ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక

2లో..

## నీట్ పరీక్షలకు

# భారీ భద్రత

## - ఎగ్జామ్ సెంటర్ల దగ్గర సెక్షన్ 163



**హైదరాబాద్** దేశవ్యాప్తంగా నేడు జరగనున్న నీట్-యూజీ పరీక్షకు ఎన్టీఏ అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. నీట్ పరీక్ష నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్‌లోని 163 సెక్షన్ అమలులో ఉంటుంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పరీక్ష కేంద్రాల వద్ద ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఒక పబ్లిక్ నోటీసు విడుదల చేశారు. ఈ నోటీసు ప్రకారం, పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఐదుగురు అంతకన్నా ఎక్కుమంది గుమికూడటం నిషిద్ధం. పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల పరిధిలోని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లను మూసివేయాలి. పరీక్ష సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కోరారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు సుమారు 22.79 లక్షలమందికి పైగా విద్యార్థులు హాజరు కానున్నారు. నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ పరీక్ష కోసం

2లో..

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు

- ప్రజలు మరో 20 ఏళ్లు ఓటు వేయరు
- రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతి బాగా పెరిగిపోయిందని ఆరోపణ
- కాంగ్రెస్ అరాచకాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని మండిపాటు
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్న కేటీఆర్




**హైదరాబాద్** కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలు, అవినీతి, కుంభకోణాలను చూసి ప్రజలు మరో ఇరవై ఏళ్లు ఆ పార్టీకి ఓటు వేయరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిందని, ఇప్పుడు చేతులెత్తేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలు చూసిన ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని అన్నారు. నిన్న మోదీ ప్రభుత్వం వాణిజ్య సిలిండర్‌పై సుమారు రూ.993 పెంచిందని, ప్రజా వ్యతిరేక విధానాలకు ఇదే నిదర్శనమని అన్నారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ఎక్కడికక్కడ నిరసనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# దేశవ్యాప్తంగా మోగిన మొబైల్స్

## - పెద్దశబ్ధంతో సైరన్ అలర్ట్




**న్యూఢిల్లీ** ప్రకృతి వైపరీత్యాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో పౌరులను తక్షణమే అప్రమత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం శనివారం దేశవ్యాప్తంగా ఒక కీలక వ్యవస్థను పరీక్షించింది. ఇందులో భాగంగా దేశంలోని పలువురి మొబైల్ ఫోన్లకు ఉదయం 11.46 నిమిషాలకు భారీ శబ్దంతో, వైబ్రేషన్‌తో కూడిన ఒక ఎమర్జెన్సీ అలర్ట్ మెసేజ్ వచ్చింది. దీంతో చాలామంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అయితే, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. 'సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్' పేరుతో రూపొందించిన ఈ వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికే ఈ పరీక్ష నిర్వహించారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ఈ దేశవ్యాప్త పరీక్షను చేపట్టింది. "మే 2న మీ ప్రాంతంలో ఎన్డీఎంఏ సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్‌లను పరీక్షిస్తుంది.

2లో..

## బెంగాల్‌లో ప్రశాంతంగా

# ముగిసిన రీపోలింగ్

## - భారీగా ఓటింగ్ నమోదు



**కోల్కతా** పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో శనివారం నిర్వహించిన రీపోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి ఉద్రిక్తతలు, అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తయింది. కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసుల కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈ ప్రక్రియ జరిగింది. సాయంత్రం 5 గంటల సమయానికి 15 బూత్‌లలో కలిపి సగటున 86.90 శాతం ఓటింగ్ నమోదైంది. మగ్రాహత్ (పశ్చిమ) నియోజకవర్గంలోని 11 బూత్‌లలో 86.11 శాతం, డైమండ్ హార్బర్ నియోజకవర్గంలోని 4 బూత్‌లలో 87.60 శాతం పోలింగ్ నమోదైనట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం వెల్లడించింది. తుది గణాంకాలు తేలిన తర్వాత పోలింగ్ శాతం 90కి పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రీపోలింగ్‌లో ఇది చాలా అధికమని వారు పేర్కొన్నారు. ఈసారి రెండు దశల్లో (ఏప్రిల్ 23, 29) జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సగటున 93 శాతం పోలింగ్ నమోదై స్వాతంత్ర్యం తర్వాత కొత్త రికార్డు సృష్టించింది. మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుండగా, అదే రోజు ఫలితాలు వెలువడనున్నాయి. ఎగ్జిట్ పోల్స్ చాలా వరకు... 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికి, బీజేపీ అధికారంలోకి వస్తుందని అంచనా వేసిన విషయం తెలిసిందే.

తెలంగాణ వాణి

ఆదివారం, మే 3, 2026

# వడదెబ్బపై అవగాహన శిబిరం





**హుజూర్ నగర్** లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని హుజూర్నగర్-1 సబ్ సెంటర్ , గోవిందాపురంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ చందన్ మరియు హెల్త్ అసిస్టెంట్ కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుతారి మరియు హమాలి కార్మికులకు వడదెబ్బపై అవగాహన కల్పించి వడదెబ్బ తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేశారు. అలాగే వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ రక్షణ చర్యల గురించి వివరించారు. అదేవిధంగా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) ప్రాముఖ్యతను వివరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకుని ఇంటికే పరిమితం అవ్వాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించి గొడుగు టోపీ లేదా టవల్ లాంటి సాంప్రదాయ దుస్తులను తప్పకుండా ఉపయోగించాలని వివరించారు. ఒకవేళ ఎవరైనా బడ దెబ్బకి గురైతే వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకువెళ్లి ద్రవపదార్థాలు తాగించాలని వెంటనే వైద్య సహాయం కోసం దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**




**హనుమకొండ** మెడికల్ విద్యకు సంబంధించి రేపు జరిగే నీట్ ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్)అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 04,వరంగల్ 02, కాజీపేట 3,జనగామ 2 వున్నాయి ) రేపు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## 10వ తరగతిలో టాప్ సాధించిన

# విద్యార్థులకు ఘన సత్కారం



**రామచంద్రపురం/తెల్లాపూర్** తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మెరుగైన మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, పట్టుదల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో చదువులు కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి శంకర్, రాజేష్, నర్సింహులు, భూపాల్ రెడ్డి, మహేష్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్యసాధన వంటి విలువలను పాటిస్తే జీవితంలో మరింత విజయాలు సాధించవచ్చని వారు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల విజయాన్ని హర్షించారు.


# వడదెబ్బపై అవగాహన శిబిరం

**హుజూర్ నగర్** లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని హుజూర్నగర్-1 సబ్ సెంటర్ , గోవిందాపురంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ చందన్ మరియు హెల్త్ అసిస్టెంట్ కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుతారి మరియు హమాలి కార్మికులకు వడదెబ్బపై అవగాహన కల్పించి వడదెబ్బ తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేశారు. అలాగే వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ రక్షణ చర్యల గురించి వివరించారు.

అదేవిధంగా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) ప్రాముఖ్యతను వివరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకుని ఇంటికే పరిమితం అవ్వాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించి గొడుగు టోపీ లేదా టవల్ లాంటి సాంప్రదాయ దుస్తులను తప్పకుండా ఉపయోగించాలని వివరించారు. ఒకవేళ ఎవరైనా బడ దెబ్బకి గురైతే వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకువెళ్లి ద్రవపదార్థాలు తాగించాలని వెంటనే వైద్య సహాయం కోసం దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు.


## మైనార్టీ పాఠశాలలో 5వ తరగతిలో

# ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

ఎల్లారెడ్డి ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల యందు నాన్ మైనారిటీ విభాగంలో ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు అర్హులైన బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. అదేవిధంగా మైనారిటీ విభాగంలో ఐదవ తరగతి నుండి 8వ తరగతి వరకు మైనార్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు ఆసక్తిగల విద్యార్థులు నేటి నుండి 6వ తారీకు వరకు పాఠశాలలో తమ యొక్క దరఖాస్తులు అందచేస్తే ఈనెల 7వ తారీకు రోజున లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు కింది నెంబర్ 94908638749014630770 లేదా పని వేళలలో పాఠశాల యందు సంప్రదించవలసినదిగా తెలియజేశారు

## శభాష్ పురం బుజుగుండ్ల రంగస్వామి

# ఇనాం భూములను పరిరక్షించండి

**- తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన శభాష్ పురం గ్రామ ప్రజలు.**

**తుగ్గలి:**తుగ్గలి మండల పరిధిలోని శభాష్ పురం గ్రామం నందు ఆక్రమణకు గురైన బుజుగుండ్ల రంగస్వామి ఇనాం భూములను పరిరక్షించి హద్దులను ఏర్పాటు చేయాలని శభాష్ పురం గ్రామ ప్రజలు శనివారం రోజున తుగ్గలి తహసిల్దార్ రవికు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శభాష్ పురం గ్రామ ప్రజలు మాట్లాడుతూ బుజుగుండ్ల రంగస్వామి కు సంబంధించిన పలు సర్వే నంబర్లలో 37.44 ఎకరాల ఇనాం భూమిని సర్వేయర్ల ద్వారా కొలిచి ఆ ఇనాం భూములకు హద్దులను ఏర్పాటు చేయాలని వారు తెలియజేశారు. అదేవిధంగా శభాష్ పురం గ్రామ పరిధిలో చెక్ డ్యాం కు సంబంధించిన భూమి హద్దులను సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని శభాష్ పురం గ్రామ ప్రజలు తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు.దీనిపై తహసిల్దార్ మాట్లాడుతూ సర్వేయర్ల ద్వారా ఇనాం భూములను కొలిచి హద్దులను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శభాష్ పురం గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి




జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం మదనపల్లి కలెక్టరేట్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదు అయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా... సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ఎఫ్ఐఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేసేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా అధికారుల దృష్టికి తీసుకురావాలని డివిఎంసి కమిటీ సభ్యులకు సూచించారు. 2025 సెప్టెంబర్ 10 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు వరకు జిల్లాలో మొత్తంగా 14 ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అయి విచారణ దశలో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కేసువారీగా పరిష్కార చర్లపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతోపాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. కేసులలో ఎప్పటి కప్పుడు ఛార్జిషీట్ దాఖలు చేయడంతో పాటు నిర్ణీత సమయంలోగా కేసులను పూర్తిచేయాలని అన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చూడాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో ప్రతినెల క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాలను సంబంధిత తాసిల్దారులు వెంటనే జారీ చేయాలని, డివిజన్ స్థాయి అధికారులు దీనిని తగిన పర్యవేక్షించాలని సూచించారు. స్పీడ్ కేసులలో త్వరితగతిన జడ్జిమెంట్ వచ్చేలా పోలీస్, న్యాయశాఖ పిపీలు కృషి చేయాలని తెలిపారు. జిల్లా నందలి ఎస్సీ ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. జలధార కార్యక్రమం వల్ల జిల్లాలో భూగర్భ జలాలు, నీటి వనరులు పెరిగాయి. ప్రతి గ్రామంలో ఆసక్తి గలవారికి పాలిచ్చే పశువులు పెంచుకునేలా ప్రోత్సహిస్తున్నాం. ఈ మేరకు ఎస్సీ ఎస్టీలను కూడా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. మాన్సూన్ సీజన్ మొదలయ్యేలోపు ఆసక్తి గలవారు ముందుకు వస్తే డిఆర్డిఏ శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీల మహిళ సంఘాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.... జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్షపాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. ఇప్పటికే నమోదైన అండర్ ట్రయల్ కేసులు, వాటి పరిష్కారం కొరకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్డిపిఓలు, డీవీఎంసీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల ప్రగతి, ఆయా అంశాలలో తీసుకున్న చర్యలపై డివిఎంసి సభ్యులు అడిగిన సందేహాలకు కలెక్టర్ మరియు ఎస్పి సందేహ నివృత్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లాలో అన్ని మండలాలలో ఎస్సీ, ఎస్టీల స్మశాన వాటికలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని కమిటీ సభ్యులు కలెక్టర్కు విన్నవించారు. ఈ అంశాలను ప్రత్యేక దృష్టితో సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిటీ సభ్యులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.అంతకుముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలు పరిష్కరించిన కేసులపై సమావేశంలో చర్చించి, ఇంకనూ తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్, ఎస్పీ అధికారులకు పలు సూచనలు జారీ చేశారుఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.శ్రీరాములు, డీఎస్పీలు, డివిఎంసి సభ్యులు వెంకటరమణ, రామకృష్ణ, శ్రీనివాసులు, రాజశేఖర్, చంద్రశేఖర్ బోడేషావలి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

# ఉద్యోగులకు నాలుగు వరాలు

బాధ్యత మాపై ఉంది" అని ఆయన భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నెలా 1వ తేదీన జీతాలు చెల్లించడం, గందరగోళం లేకుండా ఉపాధ్యాయ బదిలీలు చేపట్టడం వంటి చర్యలను ఆయన గుర్తుచేశారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు

విధానాలను అవలంబిస్తోందని అన్నారు. నిన్న మోదీ ప్రభుత్వం వాణిజ్య సిలిండర్‌పై సుమారు రూ.993 పెంచిందని, ప్రజా వ్యతిరేక విధానాలకు ఇదే నిదర్శనమని అన్నారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ఎక్కడికక్కడ నిరసనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# బతుకమ్మకుంట ముమ్మాటికీ చెరువే

కట్ట పేరిట ఉందన్నారు. 1990 నాటి నాసా శాటిలైట్ ఫోటోలతో పాటు, 1970 నాటి భారత నీటి సర్వేల రికార్డులను పరిశీలిస్తే అక్కడ పూర్వం నుంచే బతుకమ్మ కుంట ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఈ ఫొటోలు, వీడియోలను సరిపోల్చుతూ రూపొందించిన వీడియోను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. పహానీలలో కూడా ఈ చెరువు బతుకమ్మ కుంట, ఎర్రకుంట పేర్లతో నమోదై ఉందని తెలిపారు. సుధాకర్ భూమిని తాము చెరువుగా మార్చామనే ఆరోపణలు వాస్తవం కాదని, తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నామని ఆయన వెల్లడించారు.బతుకమ్మ కుంటపై తుది తీర్పు వచ్చే వరకూ దీనిమీద ఎవరూ ఓనర్‌షిప్ క్లెయిమ్ చేయకూడదనే కోర్టు నిబంధనల మేరకు బోర్డులు, గేట్లు తొలగించామని తెలిపారు. బతుకమ్మ కుంట చెరువు చుట్టూ వేసిన ఫెన్సింగ్‌ను తొలగిస్తే ప్రమాదాలు జరుగుతాయని సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలిపినట్లు చెప్పారు. వివరణతో 3 వారాల్లో అఫడవిట్‌ను దాఖలు చేయాలనిమని సోమవారం సుప్రీంకోర్టు సూచించిందని రంగనాథ్ తెలిపారు.ఇతర ప్రాంతాల్లో చేపట్టిన ఆక్రమణల తొలగింపులపై కూడా రంగనాథ్ వివరాలు అందించారు. నార్సింగిలోని ముష్కిన్ చెరువు ఆక్రమణల కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని తెలిపారు. అలాగే సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై డ్రైవ్ చేపట్టామని, అక్కడ బాధితులంతా పేదలే ఉన్నందున 1500 ఇళ్లను కూల్చివేయలేదని స్పష్టం చేశారు. ఫాతిమా కాలేజీ వివాదంలో హైకోర్టు ఆదేశాల ప్రకారం ఎఫ్‌టీఎల్ (ఎఫ్టీఎల్) డిమార్కేషన్ చేయాల్సి ఉందని తెలిపారు.

### 2093 ఎకరాలు రికవరీ చేసిన హైడ్రా

హైడ్రా ఇప్పటివరకు చేపట్టిన చర్యల ద్వారా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందని రంగనాథ్ వెల్లడించారు. మార్కెట్ ధరల ప్రకారం ఈ భూముల విలువ సుమారు రూ.18,000 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఆక్రమణలు, ఇతర నిబంధనల ఉల్లంఘనలపై ఇప్పటివరకు హైడ్రా పరిధిలో 90 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల రక్షణే ధ్యేయంగా హైడ్రా తన కార్యకలాపాలను కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# నీట్ పరీక్షలకు భారీ భద్రత

విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం మూసివేస్తారు. ఆదివారం కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నందున విద్యార్థులు అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని ఎన్‌టీఏ ఒక అడ్వైజరీ జారీ చేసింది. అడ్మిట్ కార్డు, ఫొటో గ్రాఫ్ తడిచిపోకుండా ట్రాన్స్‌పరెంట్ పౌచ్‌లు ఉపయోగించాలని సూచించింది.

# దేశవ్యాప్తంగా మోగిన మొబైల్స్

మీ మొబైల్ ఫోన్‌కు సందేశం అందిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదు. దయచేసి భయపడకండి" అని ఈ సందేశంలో పేర్కొన్నారు. భూకంపాలు, సునామీలు, పిడుగుపాట్లు వంటి ప్రకృతి విపత్తులతో పాటు, గ్యాస్ లీక్‌లు లేదా రసాయన ప్రమాదాల వంటి మానవ తప్పిదాల సమయంలోనూ నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలోని మొబైల్ వినియోగదారులకు తక్షణమే హెచ్చరికలు పంపడం ఈ వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ ఇంటిగ్రేటెడ్ అలర్ట్ సిస్టమ్‌ను పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్) అభివృద్ధి చేసింది. ఇది అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ) సిఫార్సు చేసిన కామన్ అలర్టింగ్ ప్రోటోకాల్ (సీఏపీ) ఆధారంగా పనిచేస్తుంది. గతంలో కూడా ప్రభుత్వం ఈ వ్యవస్థను కొన్నిసార్లు పరీక్షించినప్పటికీ, దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో దీన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ముందు వ్యవస్థ పనితీరును, విశ్వసనీయతను అంచనా వేయడంలో భాగంగానే తాజా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షా సందేశాలు సెల్ బ్రాడ్‌కాస్ట్ టెస్ట్ ఛానెల్స్ ఎనేబుల్ చేసుకున్న మొబైల్ ఫోన్లకు అందాయి. దేశవ్యాప్తంగా పరీక్షలు పూర్తయిన తర్వాత ఈ మొబైల్ అలర్ట్ సిస్టమ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు. అప్పుడు అన్ని మొబైల్ హ్యాండ్‌సెట్‌లకు బహుళ భారతీయ భాషలలో హెచ్చరికలు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విపత్తుల సమయంలో నష్టాన్ని తగ్గించి, పౌరుల ప్రాణాలను కాపాడటంలో ఈ వ్యవస్థ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# కవుల పాత్ర బాధ్యతాయుతమైనది..

గోదావరిఖని, సిరా వెలుగు ప్రతినిధి (మే 2): సమాజంలో కవుల పాత్ర అత్యంత కీలకమైనదని, ప్రజలను మేల్కొల్పడం, దిశానిర్దేశం చేయడంలో వారు ముందు వరుసలో ఉంటారని కవులు, రచయితలు అన్నారు. అభ్యుదయ రచయితల సంఘం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో గోదావరిఖని స్నేహ సాహితీ గ్రంథాలయంలో కార్మిక కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కవులు తమ కవితలను వినిపించారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై లెనిన్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏలేశ్వరం వెంకటేశ్, ప్రముఖ రచయిత రాకుమార, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలసాని రాజయ్య, అనుశ్రీ, రచయితలు, రచయిత్రులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దపల్లి, సిరా వెలుగు ప్రతినిధి (మే 2): రాష్ట్ర ప్రభుత్వ శ్రమ శక్తి అవార్డు 2026 గ్రహీత జక్కుల రాజేశం పటేల్ ను జాతీయ బీసీ సంఘం నేషనల్ కో- ఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ సన్మానించారు. పెద్దపల్లి మండలం గుర్రాంపల్లెకు చెందిన కార్మిక సంఘ నాయకుడు, మాజీ సింగరేణి కార్మికుడు జక్కుల రాజేశం పటేల్ 2018లో రిటైర్డ్ అయినప్పటికీ ఇప్పటికీ కార్మికుల సమస్యలపై తన గళం విప్పుతూనే ఉన్నారని కొనియాడారు. కార్మికవర్గ పోరాటాల్లో ఆయన కృషిని గుర్తించిన ప్రభుత్వం శ్రమ శక్తి అవార్డును ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ నేత, బీసీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ నేత, అమిరిశెట్టి సంజీవ్ పటేల్, రవికిరణ్ నేతలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత

**- వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మహేష్ రెడ్డి**



పెద్దపల్లి, సిరా వెలుగు ప్రతినిధి (మే 2): ప్రజల ఆరోగ్యమే తమ ప్రథమ బాధ్యత అని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని కరీంనగర్ వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో వన్ హాస్పిటల్ బృందం, గ్రామ సర్పంచ్ పిట్టల రవికుమార్, గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సరైన వైద్య వసతులు లేక ఇబ్బందులు పడుతున్న సామాన్యుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, ప్రజలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటూ ఇలాంటి సువర్ణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచితంగా జనరల్ మరియు స్పెషలిస్ట్ పరీక్షలు నిర్వహించి, రోగులకు అవసరమైన ప్రాథమిక మందులను ఉచితంగా అందజేశారు. అలాగే నిత్య జీవితంలో పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత, గాయకులు పొద్దుపొడుపు శంకర్, సర్పంచ్ రవికుమార్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వన్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం: నవీన చారి

**-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కవిత**

**-ఉచిత విద్య ఉచిత వైద్యం మా లక్ష్యం**



హైదరాబాద్ (తెలంగాణ వాణి) తెలంగాణ రక్షణ సమితి పార్టీ ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా టిఆర్ఎస్ పార్టీ కండువాను కప్పుకోవడం చాలా సంతోషకరమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా శ్రీనివాస్, హరి బోలి డివిజన్ నాయకులు రాకేష్ గ్యక్వాడ్ (సోనూ ) అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే మా లక్ష్యమని, ఎందరు ఎన్ని మాటలు మాట్లాడినా ప్రజల ఆశీర్వాదంతో అన్నిట విజయాలు సాధిస్తామని ఈ సందర్భంగా నవీన చారి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రాంతీయ పార్టీగా ఏర్పడిన తెలంగాణ రక్షణ సేన లో పూర్తి బాధ్యతలను స్వీకరించి పూర్తి సమయానికి కేటాయించి కచ్చితంగా ఆదేశానుసారంతో వచ్చే ఎన్నికల్లో మా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ని ముఖ్యమంత్రి స్థానంలో చూడాలని ఆకాంక్షిస్తూ ఇంతటి అవకాశాన్ని కల్పించిన టిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.

## ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోరంచు శ్రీకాంత్ రెడ్డి బాధ్యతల స్వీకారం



ఆదిలాబాద్, మే : 02 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అధికారులు ఆయనతో బాధ్యతలు స్వీకరింపజేసిన అనంతరం, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీకాంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి, ప్రభుత్వ సలహాదారు పెద్ది సుదర్శన్ రెడ్డి కి, రాజ్యసభ సభ్యులు మరియు ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేముల నరేందర్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి పనిచేస్తానని, రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, వివిధ రైతు మరియు కుల రాజకీయ సంఘాల నాయకులు, రైతులు పాల్గొని శ్రీకాంత్ రెడ్డిని శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్టీసీ బస్ స్టేషన్ లో చలివేంద్రం ప్రారంభం




చౌటుప్పల్, మే 2 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో స్థానిక శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ యజమాని కృష్ణ రామ్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బస్ స్టేషన్ ప్రాంగణంలో వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రయాణికుల దప్పిక తీర్చేందుకు తాము ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం చేపడతామని తెలిపారు. వ్యాపారంతో పాటు తాము సమాజ సేవలోను ముందు ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్లు బొప్పని ఆనందరావు, యాదయ్య, స్థానికులు కాసుల రఘు, ముత్యాల హనుమంత రెడ్డి, రాజేష్, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుడి జేబుకు చిల్లు

**మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



జగిత్యాల (తెలంగాణ వాణి) వాణిజ్య ఎల్పిజి సిలిండర్ ధరను హఠాత్తుగా రూ.993 పెంచడంపై కేంద్ర ప్రభుత్వం పై జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై రూ.993 పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడం వల్ల ఒక సిలిండర్ ధర రూ.3314 అవుతుందని,ఈ 2026 సంవత్సరంలోనే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 6 సార్లు పెంచిందని అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర విపరీతంగా పెరగడం వల్ల చిన్న హోటల్లో టిఫిన్ సెంటర్లు టీ స్టాళ్లు మూతపడి వాటిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నారని అన్నారు. కార్మిక దినోత్సవం నాడు సిలిండర్ ధరలు పెంచి మోడీ సామాన్యుల నడ్డి విరిచారు అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"

# నియోజకవర్గ స్థాయి సమావేశం




ఆదిలాబాద్, మే : 02 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) లో భాగంగా స్థానిక ఎస్టీ యు భవన్ నందు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి, పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. ప్రజా పాలన దరఖాస్తుల స్థితిగతులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని తాగునీరు, విద్యుత్,రహదారుల మరమ్మత్తులకు ప్రాధాన్యతనిస్తూ 99 రోజుల ప్రణాళికలో భాగంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి యంత్రాంగం నిరంతరం గ్రామ సందర్శనలు చేయాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులు ఒకే తాటిపై నడుస్తూ, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. "ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తనాయకుడు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, టి జి ఎస్ సి పి సి ఆర్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్, అదనపు ఎస్. పి సురేందర్ రావు, సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఇ డి మనోహర్ రావు, డిపిఓ రమేష్, అదనపు డి ఎం హెచ్ ఓ డా. సాధన, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాల రహిత జిల్లా నిర్మాణానికి చర్యలు.

**- గంజాయి వ్యసనానికి అలవాటుపడ్డ 14 మందిని డి అడిక్షన్ సెంటర్ కి తరలింపు.- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్, మే : 02 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా వ్యాప్తంగా గత నెలలో 16 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 28 మంది పై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు, గంజాయి వ్యసనం ద్వారా అలవాటుపడ్డ 14 మంది గంజాయి బాధితులను కోర్టు ద్వారా 30 రోజులపాటు డి అడిక్షన్ సెంటర్లకు తరలించడం జరిగిందని, వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు వీరిని డి అడిక్షన్ సెంటర్లను తరలించడం జరిగిందని తెలిపారు. గంజాయి బారిన పడిన, గంజాయి మాదకద్రవ్యాల వ్యసనాలకు అలవాటుపడ్డ వ్యక్తుల తల్లిదండ్రులు నిర్భయంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని పోలీసులు సహాయం చేసి వారికి చికిత్స అందజేసే ప్రయత్నం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జిల్లాలో గంజాయి నిర్మూలన చేయడానికి గంజాయి తాగే వారిచే అలవాటును మార్పించడం, అదేవిధంగా మాదకద్రవ్యాలను గంజాయి లాంటి వాటిని అక్రమంగా తరలించే వారిపై, పండించే వారి, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయిని జిల్లాలో కనుమరుగు చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గత నెలలో గంజాయితో సంబంధం ఉండి రౌడీషీటర్లు సస్పెక్ట్ షీటర్లు నమోదైన వారిపై అర్ధరాత్రి ఆకాశం నిర్వహిస్తూ వారి కి గంజాయి సేవించి కిట్లచే పరిశీలిస్తూ, ఒకవేళ గంజాయి సేవించినట్లు వస్తే వారిపై చర్యలు తీసుకుంటూ గంజాయిని కట్టడి చేసే చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత నెలలో దాదాపు 60 మంది సస్పెక్ట్ షీటర్లు, రౌడీ షీటర్లు తనిఖీ చేసిన సందర్భంలో 15 మంది గంజాయి సేవించినట్టు తనిఖీలో తేలగా వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అన్ని రకాలుగా గంజాయిని కట్టడి చేసి మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఆదిలాబాద్ జిల్లాను రూపుమాపేందుకు జిల్లా పోలీసు వ్యవస్థ కృషి చేస్తుందని తెలిపారు.

## ప్రతి గ్రామాన్ని అధికారులు సందర్శించాలి

**- సమస్య తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలి - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,**




జగిత్యాల:మే 02(తెలంగాణ వాణి ప్రతినిధి) జిల్లాలోని ప్రతి గ్రామానికి అధికారులు చేరుకుని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం శ్రీ లక్ష్మి నరసింహ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో వివిధ శాఖల అధికారులు గ్రామాల వారీగా పర్యటించి ప్రజల సమస్యలను నమోదు చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డులు లేనివారు, రహదారులు లేని గ్రామాలు, స్ట్రీట్ లైట్లు లేకపోవడం, తాగునీటి సమస్యలు, ఇతర మౌలిక వసతుల లోపాలు వంటి అనేక అంశాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు ప్రారంభించామని అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వం చేరుకునే విధంగా రూపొందించిన ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, ప్రతి సమస్యను సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి పంపించాలని అన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం ఉండకూడదు" అని సూచించారు. 2027 లో రానున్న గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సుమారు 450 కోట్ల అంచనాలతో ధర్మపురిలో పుష్కర ఘాట్లు ఇతర మౌలిక సదుపాయాల కోసం అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తెలిపారు. తొలి విడత ట్రైర్ వన్ ద్వారా రూ. 115 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు ధర్మపురికి డిగ్రీ కాలేజీ మంజూరు చేయించామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ధర్మపురి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేశ్, డి ఏ ఓ భాస్కర్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు,

## జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్




ధర్మారం (తెలంగాణ వాణి ) రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలవనపర్తి గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల క్యాబినెట్ సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశం చర్చకు వచ్చిందని త్వరలోనే జర్నలిస్టు మిత్రులకు ఇళ్ల స్థలాలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. 2011-12 లో ఖిలవనపర్తి గ్రామంలో థర్మల్ పవర్ స్టేషన్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రయత్నించగా జిల్లా పరిషత్ చైర్మన్ గా తాను అడ్డుకుని గ్రామంలో ఒక గజం స్థలం పోకుండా కాపాడానని మంత్రి గుర్తుచేశారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ప్రత్యేక రథం తయారు చేయించాలని ఇందుకు తన వంతుగా సహకరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి ఇప్పటికే రూ. 15 లక్షలు నిధులు విడుదల చేశామని మరో రూ. 10 లక్షలు నిధులు విడుదల చేసి డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోలు దాసరి సంతోష్, ఏఎంసీ చైర్మన్ ఎల్ రూప్లా నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎంపీడీవో వేముల సుమలత, మాజీ ఎంపీపీ కొడారి హన్నయ్య, డిసిసి కార్యదర్శి కొత్త నరసింహులు, చింతల ప్రదీప్ రెడ్డి, అసోద అజయ్ కుమార్ సాగంటి కొండయ్య, దూడ లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ఇందిరమ్మ ఇళ్ల పథకం

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



సుజాతనగర్ (తెలంగాణ వాణి) మండలంలోని సింగభూపాలెం కు చెందిన మంచినీళ్ల జిన్ను గణేష్ దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై ఆ దంపతులకు నూతన పట్టు వస్త్రాలు పెట్టిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలు కంటూ తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడుపుతు సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందే వాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మరింత మెజారిటీ ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తులని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఏదైనా ఇబ్బంది అనిపిస్తే, మంత్రి పొంగులేటితో మాట్లాడి పరిష్కరిస్తానని సీతారాములు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ మాజీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, సింగభూపాలం గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరు సాంబయ్య, రాసబంటి బాబు, నలగొర్ల మల్లయ్య, బత్తుల కేశవరావు, ముత్తిని. వెంకటేశ్వర్లు,చిమట నాగేశ్వరరావు, మెట్టెల సైదుబాబు,సాయిన్ని నర్సింహారావు, దామర్ల సర్వేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు కొమారి రవీందర్,గుగులోతు కోటేష్ మరియు బందుమిత్రులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




నల్గొండ (తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని "న్యాక్" (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య అతిపెద్ద సమస్యగా ఉందని, అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదివిన చదువుకు ఉద్యోగం ఇచ్చే విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా అన్ని జిల్లాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వాలని ఆయన కంపెనీలతో కోరారు. యువత పెద్ద ఎత్తున జాబ్ మేళాకు వస్తున్నందున ఆదివారం కూడా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా సిమెంటు కంపెనీలు, రైస్ ఇండస్ట్రీస్, ఫార్మా తదితర అనేక కంపెనీలు ఉన్నాయని, అందువల్ల స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం తో పాటు, కంపెనీలపై కూడా ఉందని అన్నారు. నిరుద్యోగ యువత ఎలాంటి ఉద్యోగం వచ్చినా ముందుగా చేరాలని, అనవసరంగా సమయం వృధా చేసుకోవద్దని ,ఉద్యోగం చేస్తూ ఉన్నత ఉద్యోగాల కోసం చదువుకోవాలని, ప్రత్యేకించి గ్రూపు ఇతర ఉద్యోగాలకు చదువుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంఎస్ ఎం ఈ కింద పరిశ్రమలు స్థాపించేందుకు అవకాశం ఉందని, దీని ద్వారా కూడా స్వయం ఉపాధి పొందవచ్చని అన్నారు. గతంలో తన హయాంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 18,400 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. నల్గొండ జిల్లా లోని న్యాక్ సంస్థ అతిపెద్దదని, దీని ద్వారా అనేక వృత్తులలో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు .పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సౌకర్యం అన్ని కల్పించామని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలలో అనేక మంది చనిపోతున్నారని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రతను చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల జిల్లాలో ఫార్మా కంపెనీలో సంభవించిన ప్రమాదాల పై మాట్లాడుతూ

అన్ని కంపెనీలు భద్రత చర్యలను తప్పకుండా పాటించాలని చెప్పారు . నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ద్వారా నిర్వహిస్తున్న జాబ్ మేళాలో నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 124 కంపెనీలు జాబ్ మేళాలో ఉద్యోగాలు ఇచ్చేందుకు రావడం జరిగిందని, ఇందులో ఐటి, బ్యాంకింగ్ ,కంప్యూటర్ ,బిజినెస్ సర్వీస్ వంటి రంగాలలో ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. కంపెనీలు వారి వద్ద ఉన్న అన్ని ఖాళీలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం రావడం ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మారుతుందని, ఇది మంచి అవకాశం అని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ డైరెక్టర్ రాజేందర్రెడ్డి తదితరులు మాట్లాడారు.

స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై. అశోక్ రెడ్డి డిప్యూటీ మేయర్ అష్రాఫ్ అలీ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు అభివృద్ధిలో శాఖ అధికారి అక్బర్ ఆలీ, పరిశ్రమల శాఖ జీఎం సతీష్, న్యాక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నీటి సంద్రమైన సిరిసిల్ల

**వేలాది మంది సమక్షంలో అశ్రునయనాలతో కడసారి వీడ్కోలు**



రాజన్న సిరిసిల్ల,మే 02 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం శోకసంద్రంలో మునిగిపోయింది. శంషాబాద్ ఓఆర్ఆర్ వద్ద శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన బొల్లి రాజు కుటుంబ సభ్యుల అంతిమ యాత్ర కన్నీటి పర్యంతమైంది.మృతులను కడసారి చూసేందుకు, వారికి తుది వీడ్కోలు పలికేందుకు నగరం నలుమూలల నుండి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. పట్టణంలోని వీధులన్నీ జనసంద్రంగా మారాయి.ఎటు చూసినా కన్నీళ్లు,గుండె పగిలే రోదనలే వినిపించాయి.ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అప్పటికప్పుడే ప్రాణాలు కోల్పోవడాన్ని జీర్ణించుకోలేని స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. వేలాది మంది ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు అంతిమ యాత్రలో పాల్గొని, అశ్రునయనాలతో తమ సంతాపాన్ని చాటుకున్నారు. ?బొల్లి రాంమోహన్ కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరికి సాధ్యం కాలేదు.వారి రోదనలు చూసి అక్కడ ఉన్న వారంతా కన్నీటి పర్యంతమయ్యారు.కన్నీటి వీడ్కోలు పలుకుతున్న వేలాది మందితో ఆ ప్రాంతం మొత్తం విషాదఛాయల్లో మునిగిపోయింది. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వేలాది మంది ప్రజల సమక్షంలో అంతిమ సంస్కారాలు జరిగాయి.

# అధికారులు నిజాయితీ... చిత్తశుద్ధితో పని చేయాలి.

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**




జగిత్యాల: మే 02(తెలంగాణ వాణి ప్రతినిధి) అధికారులు నిజాయితీ, చిత్తశుద్ధితో పని చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ విరుపాక్షి గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గస్థాయి సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రత, హెల్త్, విద్య , వ్యవసాయం, యువత క్రీడలు, విద్యుత్, పిల్లల భద్రత ,తదితర రంగాల్లో జరిగిన అభివృద్ధి పనుల కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.జగిత్యాల మున్సిపల్ రాయికల్ మున్సిపల్ వార్డు అధికారులు హాజరు శాతం లేకపోవడం పట్ల ఉన్నత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు.ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలకు సేవా చేయాలని ఆలోచనతో పని చేయాలన్నారు. విస్తృతంగా సేవ చేయాలని రాజకీయాల్లోకి రావడం జరిగిందని, సేవలు మెచ్చి జగిత్యాల ప్రజలు నన్ను గెలిపించారని వెల్లడించారు.అధికారులు కూడా ప్రజల మనసు గెలుచుకోవాలని,ప్రజలు అధికారులను వారు చేసిన సేవల్ని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత మేర ఇబ్బందిగా ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వారికి మద్దతుగా ఉండి పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, డ్రగ్స్ నిరోధకం విషయంలో ఈగల్ టీమ్ తన బాధ్యత విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు.నేటి యువత దేశానికి వెన్నెముక అని అన్నారు.వైకుంఠ ధామాలు,పల్లె ప్రకృతి పార్కుల పరిశుభ్రత గ్రామాల్లో పచ్చదనంపై సర్పంచులు,కార్యదర్శులు దృష్టి పెట్టాలన్నారు. డ్రైనేజీ నిర్మాణాలు తో పాటు ఇంకుడు గుంతలు ఏర్పాటు పై దృష్టి సారించాలని, మురుగు నీరు చెరువులో కలవకుండా చూడాలి అని,ఇంకుడు గుంతలు ప్రాధాన్యం ఇవ్వాలి అన్నారు.గ్రామాల్లో పట్టణాల్లో తడిపొడి చెత్త వేరుగా ఇవ్వాలి..ప్రజలను చైతన్యం చేయాలని, ప్లాస్టిక్ నివారణ కు చర్యలు తీసుకోవాలని,లేకుంటే డంపింగ్ యార్డు లు కూడా సరిపోవన్నారు.ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలు పట్టణ అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం ఉండేలా అధికారులు చొరవ ఉండాలన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో 78 వేల కుటుంబాలకు ఉచిత కరెంట్ అందుతుందన్నారు. సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు.రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మంచి కార్యక్రమం ఇట్టి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి,వ్యవసాయ అధికారులు ఎంపీడీవో ల సహకారం తో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యక్రమ షెడ్యూల్ ను తెలపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ తో పాటు నారాయణరెడ్డి,జిల్లా,మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,సర్పంచులు కౌన్సిలర్ లు ఉప సర్పంచ్ లు మహిళ సమాఖ్య సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం...

**భావితరాల భవిష్యత్తును కాపాడదాం**

**ఎస్పీ మహేష్ బి.గితే.**




రాజన్న సిరిసిల్ల (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) డ్రగ్స్ అనే మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా తరిమికొట్టి, భావితరాలకు ఉజ్వలమైన భవిష్యత్తును అందిద్దామని ఎస్పీ మహేష్ బి.గితే పిలుపునిచ్చారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా డ్రగ్స్ రహిత తెలంగాణ సాధనే లక్ష్యంగా శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 2కే రన్లో విద్యార్థులు,క్రీడాకారులతో కలసి ఎస్పీ మహేష్ బి.గితే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే. మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలన కోసం జరుగుతున్న ఈ యుద్ధంలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తుకు బానిస కాకుండా, పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ వాడకం వల్ల కేవలం ఆరోగ్యం మాత్రమే కాకుండా, మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని, ఇది మానసిక సమస్యలకు మరియు సామాజిక రుగ్మతలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ఒక 'యాంటీ డ్రగ్ సోల్జర్'గా మారి, సమాజంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మత్తు పదార్థాల సరఫరా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో నంబర్ 8712671111 కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని అన్నారు.అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ వంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వారి తల్లిదండ్రులపై మరియు వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.? అనంతరం విద్యార్థులు మరియు క్రీడాకారులతో ఎస్పీ డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్ఐ శ్రీకాంత్, డీసీపీఓ కవిత, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు,పోలీస్ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధి ప్రధాన ధ్యేయం

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి**

**మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**





కరీంనగర్ :మే 02 (తెలంగాణ వాణి ప్రతినిది) కరీంనగర్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సమస్యల పరిష్కరమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళి కలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.వివిధ శాఖల అధికా రులు తమ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మేయర్ కొలగాని శ్రీనివాస్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు,వివిధ శాఖల ఉన్నతా ధికారులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ సుడా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవా లని కోరారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నద ని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవు అలైవుతో పాటు అనేక ఇతర కార్యక్ర మాలను చేపడుతున్నదని చెప్పారు.పేదలు సంక్షేమ పథకాలను వినియోగించు కోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను వారంతా కలిసి సందర్శించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటో రియంలో కరీంనగర్ నియోజ కవర్గ స్థాయి కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సబిత మాట్లాడుతూ డబ్ల్యూ సి పి డబ్ల్యూ డి ఎస్ డిఎస్ సిఎస్ డిపార్ట్మెంటు చేస్తున్న ఆక్టివిటీస్ గురించి వివరించారు. ప్రజలకు ఏ విధమైన లబ్ధి చేకూరుతుందో వివరించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు చేపట్టిన తరువాత వచ్చిన స్టాటిటిక్స్ రిపోర్ట్,డెవలప్మెంట్ గురుంచి చెప్పారు.కార్యక్రమం చివర్లో ఆరఫాన్ పిల్లలకు ఆర్ఫన్ సర్టిఫికేట్,బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది.ట్రాన్సగేండర్ కి ఈ ఆర్ ఎస్ క్రింద 75,000 రూపాయలు చెక్ పంపిణీ చేయడం జరిగినది.ఆడిటోరి యం బయట ఏర్పాటుచేసిన స్టాల్స్ ని మున్సిపల్ కమిష నర్ మేయర్ ప్రజా ప్రతినిధు లు సందర్శించారు.

# ది బాటిల్లె అఫ్ బీట్స్.కార్యక్రమంలో పాల్గొన్న బోనాల మహేష్ లడ్డా




హైదరాబాద్/ శేరిలింగంపల్లి (తెలంగాణవాణి విలేకరి) శేరిలింగంపల్లి నియోజకవర్గ మియాపూర్ డివిజన్లో శ్రీ సత్య భారతీ కన్వెన్షన్ సెంటర్లో రాజేష్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాటిల్ ఆఫ్ బీట్స్ హైదరాబాద్ 2026. కార్యక్రమంలో బోనాల మహేష్ లడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: డాన్స్ పోటీలో పాల్గొన్న డ్యాన్సర్లందరినీ మనస్ఫూర్తిగా అభినందించారు. కళాకారులు తమ ప్రతిభతో రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాన్స్ ప్రోగ్రాంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## వాహన చోరీ నిందితుడి అరెస్ట్



వేములవాడ (తెలంగాణ వాణి ప్రతినిధి) వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడిముంజ గ్రామంలో ఇటీవల జరిగిన వాహన చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి,అతని వద్ద నుండి 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, వేములవాడ ప్రాంతంలో జరుగుతున్న వాహన చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు గస్తీ మరియు తనిఖీలు నిర్వహించగా ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా,అతను వాహన చోరీలకు పాల్పడినట్టు ఒప్పుకున్నాడని,నిందితుడు దామ పవన్ అలియాస్ పవన్ కళ్యాణ్ గోదావరిఖనికి చెందిన వ్యక్తి అని,నిందితుడి వద్ద నుండి మొత్తం 3 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని వేములవాడ పట్టణ సీ.ఐ వీర ప్రసాద్ తెలిపారు.ఈ కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రామ్మోహన్, పీసీ తిరుపతి, పీసీ ఇమ్రాన్‌లను సీఐ వీర ప్రసాద్ అభినందించారు.ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో మాత్రమే ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

## నంద్యాల దామోదర్ రెడ్డి మృతికి నివాళులర్పించిన దైవ



నకిరేకల్ ( తెలంగాణ వాణి) నకిరేకల్ పరిధిలోని కొప్పోల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల దామోదర్ రెడ్డి మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమానికి కేతేపల్లి మాజీ ఎంపీపీ పెరమళ్ళ శేఖర్ , కప్పల సైదులు, కాంతయ్య , పెరమళ్ళ అనిల్ కుమార్, శ్రీనివాస్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రభుత్వ ' విప్ '



నకిరేకల్ (తెలంగాణ వాణి) నకిరేకల్ మండలం నోముల, చందుపట్ల గ్రామాల్లో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నోముల, చందుపట్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశామని ఈ కేంద్రం నుండి ఇప్పటికే పెద్ద మొత్తంలో దాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. లారీల ద్వారా మిల్లర్లకు ధాన్యం తరలింపులో కొంత ఆలస్యం జరిగినప్పటికీ, కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, సివిల్ సప్లయిస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రక్రియని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులకు లేదా తనకు నేరుగా తెలియజేయాలని వేముల వీరేశం పేర్కొన్నారు.

## కోలూరు తండా సర్పంచ్ నిర్మలబాయి గణేష్ కృతజ్ఞతలు



నిర్మల్–తానూర్ (తెలంగాణ వాణి ప్రతినిధి)నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని కోలూరు తండా గ్రామ అభివృద్ధికి సుమారు రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి కి గ్రామ సర్పంచ్ పవర్ నిర్మలబాయి గణేష్ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు చేపట్టేందుకు విట్టల్ రెడ్డి చేసిన సేవలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. అలాగే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి,జాదవ్ దినేష్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించండి

**- ఇకనైనా విద్య హక్కు చట్టాన్ని అమలు చేయండి - అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సుంచు మల్లేశం**



ధర్మారం :మే 02 (తెలంగాణ వాణి ) ఇటీవల భారత సుప్రీంకోర్టు విద్య హక్కుచట్టం(ఆర్ టిఈ యాక్ట్. 2009) అత్యంత కీలకమైన మరియు చారిత్రాత్రకమైన తీర్పును వెలువరించిందని ఇకనైనా ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల కేటాయింపును కఠినంగా అమలు చేయాలని దీనిని ఒక జాతీయ మిషన్ గా భావించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సుంచు మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. 2009 విద్యాహక్కు చట్టం ద్వారా పేద విద్యార్థులకు ప్రతి ప్రైవేటు పాఠశాలలో నూటికి 25% సీట్లను కెటాయించాలనే నిబంధనలు ప్రైవేటు పాఠశాలలు అమలు చేయకపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఈ చట్టం కింద ఎంపిక చేసి పంపిన విద్యార్థులకు ప్రవేశం కల్పించడానికి ప్రైవేటు పాఠశాలలు నిరాకరిస్తున్నారని ఇట్టి విషయంలో అనేకసార్లు ఎంఈఓ గారితో మాట్లాడి దరఖాస్తు ఇస్తే కూడా తీసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒక ఆటో డ్రైవర్ లేదా వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డలతో కలిసి పాఠశాలలో ఒకే బెంచీ పై కూర్చోవడం సహజమైన నిర్మాణాత్మకమైన ప్రక్రియ గా మారాలని ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు ఆర్టికల్ 21ఏ,39(ఎఫ్ ) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు అని కోర్టు పేర్కొనడం జరిగిందని మల్లేశం తెలిపారు.ఇప్పటికైనా ప్రైవేటు పాఠశాలలు సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి ప్రతి ప్రైవేటు పాఠశాలలో నూటికి 25% పేద విద్యార్థులకు ఉచిత విద్యా అందించేందుకు ముందుకు రావాలని మల్లేశం కోరారు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశా లలపై జూన్ నెలలో నిరాహార దీక్షకు దిగనున్నట్లు ఆయన హెచ్చరించారు.

# ప్రజా పాలనతో గడప గడపకు సంక్షేమ పథకాలు



వేములవాడ (తెలంగాణ వాణి ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే చేరుస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం వేములవాడలో నిర్వహించిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ నియోజకవర్గ స్థాయి సభకి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రామ, మండల సభల ద్వారా ప్రజల నుంచి అందిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని,అందులో భాగంగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి కీలక నిర్ణయాలను అమలు చేస్తున్నామని అన్నారు.విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని,200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైందని, భవిష్యత్తులో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తరహాలోనే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి 150 కోట్ల రూపాయలు కేటాయించామని, పట్టణ ప్రజల కోరిక మేరకు రోడ్డు వెడల్పు పనులను చేపడుతున్నామని అన్నారు. వీటితో పాటు సాగునీటి ప్రాజెక్టులైన కలికోట సూరమ్మ, మల్కపేట రిజర్వాయర్,మర్రిపల్లి పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటి భరోసా కల్పిస్తామని అన్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 1000 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు 10 ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని,సోషల్ మీడియా వంటి వ్యాపకాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో రైతు భరోసా కింద 67,810 మంది రైతులకు, రుణమాఫీ ద్వారా 18,488 మందికి భారీగా లబ్ధి చేకూరిందని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను సందర్శించి ప్రదర్శనలను తిలకించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకుల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు,ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం అభివృద్దే అంతిమ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల (తెలంగాణ వాణి) రైతు సంక్షేమశీ, అభి వృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి, వెంకట్రావు పేట, వేంపల్లి, వాల్గొండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మల్లాపూర్ మార్కెట్ చైర్ పర్సన్ వనతడుపుల పుష్పలత నర్సయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వరివేస్తే ఉరి అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను అనేక ఇబ్బందుల పాలు చేశారని, కట్టింగుల పేరుతో రైతులను నిలువు దోపిడీ చేశారన్నారు. నేడు రేవంత్ రెడ్డి నాయక త్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని,అన్నదాత లకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా కొనుగోలు సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. తూకం విషయంలో అన్నదాత లకు ఎలాంటి అన్యాయం జరిగినా ఊరుకోబోమన్నా రు.రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్ద తు ధర పొందాలని సూచించా రు.దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోయి గోడప డోదని అన్నారు.ఈ కార్యక్ర మంలో జ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వనతడుపుల పుష్పలత నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి,పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, రైతులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ బాబు మృతి పార్టీకి తీరని లోటు

**కడవరకు ఎర్రజెండా అండతో ప్రజా సేవకే అంకితమయ్యారు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం (తెలంగాణ వాణి) పాత కొత్తగూడెంకు చెందిన సీనియర్ కార్యకర్త బి. సురేష్ బాబు మృతి పార్టీకి తీరని లోటు అని, ఆయన ఆశయ సాధనే మనందరికీ లక్ష్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సురేష్ బాబు మృతి చెందిన విషయం తెలుసుకున్న సాబీర్ పాషా, వారి నివాసానికి చేరుకుని మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ బాబు తన జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడారని, నిరంతరం బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచారని కొనియాడారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఆయన సేవలు చిరస్మరణీయమని, వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, పడాల భవాని ప్రసాద్, రజని బాబు, రవి వున్నారు.

## మెట్ పల్లి లో అగ్నికి ఆహుతైన ఆటో స్టోర్

**ప్రమాద స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



మెట్ పల్లి (తెలంగాణ వాణి) మెట్ పల్లి పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో గల ఆటో స్టోర్ లో శనివారం అగ్ని ప్రమాదం సంభవించి ఆటో స్టోర్ అగ్నికి ఆహు తైంది. సమాచారాన్ని తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెంటనే ప్రమాద స్థలాన్ని సందర్శించి అగ్ని ప్రమాదం సంభవించడా నికి గల కారణాలు సంధిత అధికారులను అడిగి తెలుసు కొన్నారు.శ్రీనాథ్ ఆటో స్టోర్ లోని ఆయిల్ టైర్లు ప్లాస్టిక్ వస్తువులు అగ్ని ప్రమాదంలో కాలి బూడిద కాగా స్థానికశీగా ఆందోళనకు గురిచేసింది. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని జువ్వాడి కృష్ణారావు సూచించారు.అగ్ని మాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి.బాధిత వ్యాపారిని పరామర్శిస్తూ ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం తరుపున సహాయాన్ని అందించాలన్నారు.ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలని ముఖ్యంగా వ్యాపార సంస్థల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించా రు.నేటి ప్రమాదంలో సుమారు రూ.40 లక్షల వరకు నష్టం సంభవించినట్లు ఆటో స్టోర్ యజమాని తెలినట్లు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు.ఘటనతో వ్యాపార వర్గాల్లో ఆందోళనకు గురి కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు తక్షణమే స్పందించినం దుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.బాధితులకు త్వరితగతిన సహాయం అందించాలని నష్టపరిహారం కల్పించాలని స్థానికులు కోరారు.జువ్వాడి కృష్ణారావు వెంట మెట్ పల్లి సీఐ సురేష్ బాబు,పోలీస్ అధికారులు, అగ్నిమాపక సిబ్బందితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అధికారులు, అగ్ని మాపక సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వీయ జనగణన నమోదు చేసుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి** స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మే 10వ తేది వరకు జరుగనున్న స్వీయ జనగణన కార్యక్రమంపై శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు స్వీయ జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖల వారీగా లక్ష్యాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. నమోదుకు ష్ట్రబిబిజూబ:// బవ.ఇవనిబబీబ.ఐనీల.తిని లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర శాఖల సిబ్బంది, ప్రజలు నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన చేయడం వల్ల జనాభా గణన సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.మే 11 తరువాత ఇంటికి వచ్చే గణన అధికారికి సెల్ఫ్ ఎన్యూమ రేషన్ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సీపీఓ జవహర్, ఆర్డిఓ హరికృష్ణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పిల్లాపాపలతో నిండు నూరేళ్లు జీవించాలి**



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) కాంగ్రెస్ నాయకులు, సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయుసి ఉపాధ్యక్షులు ఎండి రజాక్, ఫాతిమా ల పెద్ద కుమారుడు పాషా జునైద్, సపురా లను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు.ఐఎన్టీయుసి కొత్తగూడం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్, ఫాతిమా లకు చెందిన పెద్ద కుమారుడు వివాహం ఇటీవల జరిగింది. ఈ వివాహానికి హాజరు అయ్యేందుకు వీలుపడకపోవడంతో శనివారం కొత్తగూడెంలోని ఎస్.సి.బి. నగర్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే నూతన దంపతులకు, రజాక్,ఫాతిమా ల వారికి పట్టు వస్త్రాలను బహూకరించారు. తొలుత తమ ఇంటికి వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ బలరాం నాయకులను రజాక్ దంపతులు పట్టు శాలువాలతో సత్కరించారు. నూతన దంపతులను ఆశీర్వదించేందుకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు మహబూబాబాద్ లోక్ సభ సభ్యులు బలరాం నాయక్, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎస్.లలిత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్ల మురళి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచెర్ల చంద్ర శేఖర్ రావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పెద్ద బాబు, కొత్తగూడెం కార్పొరేటర్స్, ఐఎన్టీయుసి నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితర ప్రముఖులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# ప్రహారీ గోడను తొలగించిన సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది

**లంచం ఇవ్వలేదని ప్రహరీ గోడ కూల్చివేత**

**క్యాన్సర్ వ్యాధితో తమ్ముడు, ఆడపిల్లలతో**

**తీవ్ర ఆర్థిక ఇబ్బందులు,బాధితుల ఆవేదన**




మందమర్రి, (తెలంగాణ వాణి): పట్టణంలోని మూడవ జోన్ కు చెందిన బొద్దిరెడ్డి రవీందర్ రెడ్డి ఇంటి ప్రహరీ గోడను శనివారం సింగరేణి ఏరియా ఎస్ అండ్ పీసీ సిబ్బంది కూల్చివేశారు. సెక్యూరిటీ సిబ్బంది తమను 20 వేల రూపాయలు లంచం అడగగా, నిరాకరించడంతో తన ప్రహరీ గోడను తొలగించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, తాను, తన కుటుంబ సభ్యులు అదే ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని, తమకు వివాహాలు అయ్యి, కుటుంబం పెద్దది కావడం, ఇల్లు శిథిలావస్థకు చేరడంతో రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తో పాటు ఏరియా జిఎం కు సమస్యను వివరించగా, వారు ఇంటిని బాగు చేసేందుకు అనుమతులు సైతం ఇచ్చారని తెలిపారు. వారి అనుమతులతో ఇంటి బాగు చేసుకోగా, ప్రహరీ గోడ మాత్రం కాలువకు కొద్దిగా ముందుకు వచ్చిందని, అయితే ఇదే ప్రాంతంలో అదే కాలువపై అనేక ఇళ్ళు, షాపులు నిర్మాణం జరిగాయని, వాటిని తొలగించకుండా కేవలం తమను, తమ ఇంటి నిర్మాణం మాత్రమే లక్ష్యంగా చేసుకుని సెక్యూరిటీ సిబ్బంది వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇంటి ప్రహరీ కూడా నిర్మాణం చేస్తున్న సమయంలోనే ఏరియా సింగరేణి ఎస్ అండ్ పీసీ విభాగానికి చెందిన జంగా శ్రీనివాస్, గుజ్జు కోమురయ్యలు వచ్చి నిర్మాణాన్ని పరిశీలించారని, అప్పుడు నిర్మాణాన్ని అడ్డుకోకుండా, నిర్మాణం పూర్తయిన అనంతరం తమకు ఫోన్ లో, ఇంటికి వచ్చి మరి 20 వేల రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారని, తాము లంచం ఇవ్వడానికి నిరాకరించడంతో ప్రహరి గోడ తోపాటు ఇంటిని సైతం తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.

సరిగ్గా వారం తర్వాత శనివారం వారు ఏరియా సెక్యూరిటీ సిబ్బంది స్థానిక పోలీసులతో కలిసి వచ్చి, తమ ఇంటి ప్రహరీ గోడను కూల్చివేశారని ఆవేదన వ్యక్తంచేశారు. నిర్మాణాన్ని మొదట్లోనే ఆపితే తమకు లంచం రాదనే కారణంగానే నిర్మాణం పూర్తయిన అనంతరం లంచం అడుగగా, తమ నిరాకరించడంతోనే ఇంటి ప్రహరీ గోడను తొలగించి, తమను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. నిర్మాణం పూర్తైన తర్వాత కట్టడాన్ని తొలగించడంతో తీవ్ర అన్యాయం జరిగిందని, లంచం అడిగి, వేధింపులకు పాల్పడిన సెక్యూరిటీ సిబ్బంది పై తక్షణమే విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తన తమ్ముడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇప్పటికీ చికిత్స పొందుతున్నాడని, తమకు ఆడపిల్లలు కలరని, ఇల్లు లేకపోవడం, తమ్ముని చికిత్స తో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ, అప్పు చేసి ఇంటి నిర్మాణాన్ని చేస్తుండగా, కనీసం మానవత్వం లేకుండా లంచం కొరకు తమను వేధింపులకు గురి చేయడం సరైనది కాదన్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా కాగా, అధికారులు స్పందించి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న ఏడుకోల పవన్ కుమార్



మందమర్రి టౌన్ మే 02 (తెలంగాణ వాణి విలేకరి) మేడే ను పురస్కరించు కొని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందమర్రి ఏరియా కే కే 5 మైనింగ్ సర్దార్ ఏడుకోల పవన్ కుమార్ శ్రమ శక్తి అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హైద్రాబాద్ లోని తన నివాసం లొ శనివారం పవన్ కుమార్ కు శ్రమ శక్తి అవార్డు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏడుకోల పవన్ కుమార్ మాట్లాడుతూ మేడే సందర్బంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తి తో కార్మికుల హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు అందజేసిన మంత్రి వివేక్ కు ధన్యవాదాలు తెలిపారు. శ్రమ శక్తి అవార్డు పొందిన సందర్బంగా పలువురు కార్మికులు, సన్నిహితులు పవన్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో నిర్మల్ పట్టణంలో నియోజకవర్గ స్థాయి సమావేశ



నిర్మల్, మే:02(తెలంగాణ వాణి ప్రతినిధి) పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కొరకు ఎన్నో పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు తదితర అన్ని అంశాల్లో పేదల ఉన్నతికి పాటుపడుతుందని చెప్పారు. త్వరలోనే మరిన్ని కొత్త పథకాలు ప్రారంభిస్తుందన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం నుంచి రైతు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని అన్నారు. మున్ముందు ఇదే ఉత్సాహంతో అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ లో గడియారం అక్షయ కు గోల్డ్ మెడల్



మంచిర్యాల,మే 02 (తెలంగాణ వాణి): టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి-పల్లవి దంపతుల కుమార్తె డాక్టర్ గడియారం అక్షయ గోల్డ్ మెడల్ సాధించింది. శుక్రవారం హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో నిర్వహించిన స్నాతకోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అక్షయ ఎంబిబిఎస్ పట్టాను, గోల్డ్ మెడల్ ను అందుకుంది. ఈసందర్భంగా ఆమె తండ్రి టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఎంబిబిఎస్ లో తన కుమార్తె అక్షయ గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషం ఉందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకుంటూ, వైద్యురాలుగా బీద ప్రజలకు ఉచిత సేవలు అందించేందుకు ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గడియారం అక్షయ ను ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలి:సీపీ గౌస్ఆలం



కరీంనగర్ (తెలంగాణ వాణి) నేడు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్షను పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేలా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులుగా ఉండటం నిషిద్ధమని స్పష్టం చేశారు. పరీక్షా సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ కేఫ్లను తప్పనిసరిగా మూసి వేయించాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రాల వద్ద వాహనాల రద్దీ లేకుండా చూడాలన్నారు. విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఎన్.టి.ఎ నిబంధనల ప్రకారం అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అను మతించాలని సూచించారు.

**పోలీస్ కమిషనర్ సందేశం:**

"విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన నీట్ పరీక్షను పారదర్శకంగా,ప్రశాంతంగా నిర్వహించడమే మన బాధ్యత.ఎవరైనా అల్లరి మూకలు పరీక్షకు ఆటంకం కలిగించినా లేదా అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఏసీపీలు,సీఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుబ్బాక ప్రజాపాలన కార్యక్రమంలో ఉద్రిక్తత

**దుబ్బాక** శనివారం నాడు జరిగిన దుబ్బాక ప్రజాపాలన కార్యక్రమంలో ఉద్రిక్తత తలెత్తింది. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిలదీసారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతుండగా అధికారులు మైకులు కట్ చేసారు. దీంతో ఆగ్రహంతో ఎమ్మెల్యే మైకులను నేలకేసి కొట్టివేసారు. వడ్ల కొనుగోలును వెంటనే ప్రారంభించాలని నేలపై కూర్చొని నిరసనకు దిగారు.

# నవ దంపతుల ఆత్మహత్య

**హైదరాబాద్** ప్రేమించి పెళ్లి చేసుకొని, నెల రోజులు గడవక ముందే జంట ఆత్మహత్య చేసుకుంది. కూకట్ పల్లిలో మార్చి 8వ తేదీన ప్రేమించుకున్న కార్తీక్, మంజుల చి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుననారు. కానీ నెల రోజులు గడవక ముందే నవ దంపతుల ఆత్మహత్య బంధువులు విషాదంలో ముంచివేసింది. ఉరేసుకొని ఒకరు.. విషం తీసుకొని మరొకరు బలవన్మరణం చెందారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది

# స్నిఫర్ జాగిలం "సింధు" కోసం ఆధునిక కెన్నెల్‌శ్రీ ప్రారంభం

మహబూబ్నగర్ జిల్లా పోలీస్ శాఖలో స్నిఫర్ జాగిలం "సింధు" కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఆధునిక కెన్నెల్ జిల్లా ఎస్పీ డి.జానకి, శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ రు మాట్లాడుతూ, నేర నియంత్రణలో స్నిఫర్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా పేలుడు పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల పరిశీలన వంటి సందర్భాల్లో జాగిలాలు పోలీసులకు ఎంతో సహాయపడుతున్నాయని తెలిపారు.

"సింధు" ఇప్పటికే శిక్షణ పొందిన నైపుణ్యంతో భద్రతా చర్యల్లో కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. సింధు కోసం ఏర్పాటు చేసిన ఈ కెన్నెల్ ను ఆధునిక సదుపాయాలతో నిర్మించామని, ఇందులో శుభ్రత, సరైన గాలి ప్రవాహం, విశ్రాంతి కోసం అనుకూల వాతావరణం, తాగునీరు మరియు శిక్షణకు అవసరమైన వసతులు కల్పించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి డాగ్ స్క్వాడ్ (జాగిలాల దళం)ను అభివృద్ధి చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని శిక్షణ పొందిన జాగిలాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఔః రత్నం, ఒఖీ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఖీఎ లు కృష్ణయ్య, పోలీస్ అధికారులు, జాగిలాల దళం సిబ్బంది పాల్గొన్నారు.

# "సే నో టు డ్రగ్స్" ర్యాలీ

**హనుమకొండ** ప్రజాపాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "సే నో టు డ్రగ్స్ " అంశంపై శనివారం ఉదయం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హనుమకొండ అదాలత్ సర్కిల్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు సాగింది. ఈ ర్యాలీ ను వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ ఛాహాత్ బాజ్పాయ్ జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డిడబ్ల్యుఓ విశ్వజ పోలీస్, ఎక్సైజ్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఈగల్ టీం, ఆశా వర్కర్లు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రంగారెడ్డి బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ భేటీ

**హైదరాబాద్** నంది నగర్ నివాసంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చ జరిగింది. తోపాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూఎఖీ) కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ జరిగింది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో (పంచాయతీ, మున్సిపల్) మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలకు అయన అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలన్న కేటీఆర్ సూచించారు.

# ఇవానా జువెల్స్ ప్రారంభం

**హైదరాబాద్** బంగారం వజ్రాభరణాల కలెక్షన్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని విక్కీ ఫ్లో చైర్ పర్సన్ శ్రీధర్ రెడ్డి అన్నారు హైదరాబాద్ సోమాజిగూడ రాజ్ భవన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇవానా జువెల్స్ షోరూమ్ ను నిర్వహణకులతో కలిసి ఆమె లాంచ్ చేశారు. ల్యాబ్-గ్రోన్ డైమండ్ జువెలరీకి ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని హైదరాబాదులో కొత్తగా మరో షో రూమ్ లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.

తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రధాన నగరాల్లో ఔట్లెట్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. సూరత్కు చెందిన ప్రపంచ స్థాయి తయారీ నైపుణ్యమే పునాదిగా ఇవానా జువెల్స్ వారసత్వ హస్తకళకు, ఆధునిక సాంకేతికతకు మధ్య ఉన్న అంతరాన్ని విజయవంతంగా భర్తీ చేస్తుందని ఇవానా జువెల్స్ వ్యవస్థాపక సభ్యుడు యోగిత్ జిందాల్ పేర్కొన్నారు.

## ఫైట్ మాస్టర్ దర్శకత్వంలో...

# రేపు పట్టాలెక్కుతున్న గోపీచంద్ కొత్త చిత్రం




యాక్షన్ హీరో గోపీచంద్ తన కెరీర్‌లో వరుసగా ఆసక్తికరమైన ప్రాజెక్టులను లైన్‌లో పెడుతున్నారు. ప్రస్తుతం 'భరత వర్ష' అనే పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్న ఆయన, తాజాగా తన 34వ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా ద్వారా ప్రముఖ ఫైట్ మాస్టర్ వి.వెంకట్ దర్శకుడిగా పరిచయం కాబోతుండటం విశేషం. టాలీవుడ్‌లో సంచలన విజయాలకు కేరాఫ్‌గా నిలిచిన 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విభిన్నమైన కథలతో, కమర్షియల్ హంగులను జోడించి భారీ చిత్రాలను నిర్మించే విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డిల 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్ రాబోతోంది. ఇది ఒక హై-బడ్జెట్ ఎపిక్ యాక్షన్ డ్రామాగా, భారీ స్థాయిలో రూపుదిద్దుకోనుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. నారింజ రంగులో మండిపోతున్న ఆకాశం, భారీగా ప్రకాశిస్తున్న సూర్యుడు, ఒక రాతి శిఖరంపై రాజసంగా నిలబడి ఉన్న నల్ల చిరుతపులి.. ఇలా పోస్టర్ మొత్తం ఒక పవర్‌ఫుల్, మైథిక్ ప్రపంచాన్ని పరిచయం చేస్తోంది. చిరుత శరీరంపై రహస్య భాషను తలపించేలా మెరుస్తున్న గీతలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ చిత్రం ముడి శక్తి, ఉత్కంఠభరితమైన యాక్షన్‌తో నిండి ఉంటుందని పోస్టర్ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో అత్యంత డిమాండ్ ఉన్న యాక్షన్ కొరియోగ్రాఫర్లలో ఒకరైన వి.వెంకట్, ఈ సినిమా కోసం ఉత్కంఠభరితమైన యాక్షన్ డ్రైవ్‌తో కూడిన కథను సిద్ధం చేశారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. Gopichand34 పూజా కార్యక్రమాలు రేపు అనగా, ఆదివారం జరగనున్నాయని చిత్ర బృందం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్ట్‌కు అత్యుత్తమ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. శామ్‌దత్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, శామ్ సి.ఎస్. సంగీతాన్ని సమకూరుస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్లు రామకృష్ణ-మోనిక ఈ చిత్రానికి పనిచేయనున్నారు. గోపీచంద్ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.

# ఆధ్యాత్మిక రహస్యాల చుట్టూ తిరిగే 'అగధ'



ఆధ్యాత్మిక రహస్యాలు ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తూనే ఉంటాయి .. ఆశ్చర్యాన్ని రేకెత్తిస్తూనే ఉంటాయి. దైవిక శక్తులు .. అవి చూపించే ప్రభావం చుట్టూ ఈ తరహా కథలు నడుస్తూ ఉంటాయి. ఇలాంటి కథలు గతంలో ఎమ్మెస్ రాజు బ్యానర్లో రూపొందాయి. కథాకథనాల పరంగా అలరిస్తూ, బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాలను నమోదు చేశాయి. అలాంటి ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'అగధ'.టైటిల్ తో .. ఆ టైటిల్ ను డిజైన్ చేసిన తీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన సినిమా ఇది. సీనియర్ నటి మంజుల మనవరాలు .. వనిత విజయ్ కుమార్ కూతురు 'జోవిక' ఈ సినిమాలో ప్రధానమైన పాత్రను పోషించింది. రీసెంటుగా వదిలిన ఆమె పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఉల్కా గుప్తా .. కామాక్షి భాస్కర్ల పోస్టర్లు కూడా ఈ సినిమాపై అంచనాలు పెంచాయని చెప్పాలి. ఆదివరహా బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమా, ప్రస్తుతం పోస్టు ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఆధ్యాత్మిక రహస్యాలు .. దైవిక శక్తుల చుట్టూ తిరిగే కథ ఇది. అందువలన గ్రాఫిక్స్ కి ఎక్కువ అవకాశం ఉన్న కంటెంట్ ఇది. సినిమా నిడివిలో 45 నిమిషాల పాటు గ్రాఫిక్స్ ఉంటాయని చెబుతుండటం ఆడియన్స్ లో మరింత ఉత్కంఠను పెంచుతోంది. 85 రోజుల పాటు షూటింగు జరుపుకున్న ఈ సినిమా, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు .. తమిళ .. మలయాళ .. కన్నడ .. హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ సినిమా, సంచలనాన్ని సృష్టించడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.

# అట్టహాసంగా బెల్లంకొండ రిసెప్షన్..

## - సందడి చేసిన సినీ, రాజకీయ ప్రముఖులు



టాలీవుడ్ యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన బ్యాచిలర్ జీవితానికి గుడ్‌బై చెప్పి కావ్య రెడ్డితో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య సంప్రదాయబద్ధంగా ఈ వివాహ వేడుక జరిగింది. ఈ శుభవార్తతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ 29న తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం సన్నిధిలో ఈ పెళ్లి అట్టహాసంగా జరిగింది. వేదమంత్రాల మధ్య సాయి శ్రీనివాస్ మూడు ముళ్లు వేసి కావ్యను తన జీవిత భాగస్వామిగా స్వీకరించారు. ఈ వేడుకకు ఇరు కుటుంబాల బంధువులు, స్నేహితులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. పెళ్లి అనంతరం మే 1న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా వెడ్డింగ్ రిసెప్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సినీ, రాజకీయ ప్రముఖులతో కళకళలాడింది. టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించారు.రిసెప్షన్‌కు చిరంజీవి, నాగార్జున, మోహన్ బాబు, నాగ చైతన్య, కాజల్ అగర్వాల్, గోపీచంద్, శ్రీకాంత్, తరుణ్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. అలాగే అలీ, నిర్మాత దిల్ రాజు, రాజకీయ నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలో చిరంజీవి, మోహన్ బాబు వంటి సినీ దిగ్గజాలకు బెల్లంకొండ కుటుంబం పాదాభివందనం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ క్షణాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

సాయి శ్రీనివాస్ తన పెళ్లి ఫోటోలను పంచుకుంటూ తన భార్యను అభిమానులకు పరిచయం చేశారు. ఆమెను "పవర్‌ఫుల్" అని అభివర్ణించడం అభిమానులను ఆకట్టుకుంది. ఈ జంట క్యూట్‌గా కనిపిస్తూ అందరి మనసులు గెలుచుకుంటోంది. ప్రస్తుతం ఈ పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్

## ఆ విషయాన్నే

# మర్చిపోయా!



దళపతి విజయ్‌తో సన్నిహిత సంబంధాల్ని కొనసాగిస్తూ తమిళనాట వార్తల్లో నిలుస్తున్నది అగ్ర కథానాయిక త్రిష. తాజాగా సూర్య 'కరుప్పు' సినిమా విషయంలో నిర్మాతలకు, త్రిషకు మధ్య రాజుకున్న వివాదం చర్చనీయాంశంగా మారింది. 'కరుప్పు' చిత్రం ఈ నెల 14న తమిళ, తెలుగు భాషల్లో విడుదలకు సిద్ధమవుతున్నది.ఇరవైఏండ్ల విరామం తర్వాత సూర్యతో కలిసి త్రిష నటించిన చిత్రమిది కావడం విశేషం. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలకు త్రిషను దూరంగా పెట్టినట్లు కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతున్నది. ఇటీవల నిర్వహించిన ఆడియో వేడుకలో కూడా త్రిష కనిపించలేదు. వేదికపై ఆమె గురించి ఎవరూ మాట్లాడలేదు. ఈ నేపథ్యంలో చిత్రబృందంపై విమర్శలొస్తున్నాయి.తాజాగా త్రిష తాలూకు లుక్ వీడియోను శుక్రవారం రిలీజ్ చేశారు. దీనిపై త్రిష వ్యంగ్యంగా స్పందించింది. ఈ సినిమాలో తాను నటించిన విషయాన్ని మర్చిపోయానని, కనీసం ఈ వీడియోతో గుర్తుచేసినందుకు థాంక్స్ అంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. దీంతో నిర్మాతలు, త్రిష మధ్య నిజంగానే వివాదాలు తలెత్తాయని చెన్నై సినీ వర్గాల్లో వినిపిస్తున్నది.

# డాక్టర్ ఆత్మఘోష

## - మలయాళ

కథానాయిక భావన ప్రధాన పాత్రలో నటించిన 'హంట్' చిత్రం తెలుగులో 'డాక్టర్ కీర్తి ఎంబీబీఎస్ ఎంఎస్' అనే పేరుతో అనువాదమవుతున్నది. షాజీ కైలాస్ దర్శకుడు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కలకత్తా వైద్యురాలి రేప్ అండ్ మర్డర్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మే 8న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవలే టీజర్‌ను నిర్మాతలు స్వర్ణకుమారి దొండపాటి, ఎం.విశ్వనాథ రెడ్డి విడుదల చేశారు. ? ఈ సినిమాలోని భావోద్వేగాలు హృదయాల్ని కదిలిస్తాయని, ఆ వైద్యురాలి ఆత్మఘోషను ఆవిష్కరిస్తూ కథ సాగుతుందని మేకర్స్ తెలిపారు. రెంజి పనికర్, చందునాథ్, డెయిన్ డేవిస్, అనుమోహన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కైలాస్ మీనన్, దర్శకత్వం: షాజి కైలాస్.



# ఓటీటీ తెరపైకి ప్రదీప్ రంగనాథన్ మూవీ!



ప్రదీప్ రంగనాథన్ కి యూత్ లో మంచి క్రేజ్ ఉంది. ఆయన నుంచి ఒక సినిమా వస్తోందంటే, యూత్ ఆసక్తితో ఎదురుచూస్తూ ఉంటుంది. అందువలన యూత్ ను దృష్టిలో పెట్టుకునే ఆయన తన సినిమాలను ప్లాన్ చేసుకుంటూ ఉంటాడు. ఆయన నుంచి వచ్చిన తాజా చిత్రమే 'లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ'( ాxఖ). విఘ్నేశ్ శివన్ తన సొంత బ్యానర్ పై తెరకెక్కించిన సినిమా ఇది. కృతి శెట్టి కథానాయికగా అలరించిన ఈ సినిమాను, ఏప్రిల్ 10వ తేదీన థియేటర్లలో విడుదల చేశారు. గతంలో ప్రదీప్ చేసిన సినిమాలన్నీ చాలా తేలికగా 100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాయి. దాంతో ఈ సినిమా కూడా ఒక రేంజ్ లో వసూళ్లను కొల్లగొడుతుందని భావించారు. ఆ నమ్మకంతోనే 100 కోట్ల వరకూ ఖర్చు పెట్టారు. అయితే ఈ సినిమా 60 కోట్ల దగ్గరే తన జోరును తగ్గించింది. 100 కోట్ల మార్క్ ను టచ్ చేయలేకపోయింది. అలాంటి ఈ సినిమా ఈ నెల 6వ తేదీ నుంచి ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన 'అమెజాన్ ప్రైమ్' నుంచి వచ్చేసింది. ఇది లవ్ స్టోరీనే .. కాకపోతే ఇప్పటి కాలానికి చెందిన ప్రేమకథ కాదు. 2040లో ప్రేమలు ఎలా ఉండబోతున్నాయి? అనే విషయాన్ని చూపించే ప్రయత్నం చేశారు. అప్పటి యూత్ ధోరణి ఎలా ఉంటుంది? వాళ్ల ఆలోచన విధానం ఎలా ఉంటుంది? అనేవి వినోదభరితంగా చూపించే ప్రయత్నం చేశారు. సైంటిఫిక్ రొమాంటిక్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ సినిమా, ఓటీటీ వైపు నుంచి ఎన్ని మార్కులు తెచ్చుకుంటుందనేది చూడాలి.

# గ్రామదేవతలకు వందనం



తిరువీర్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'భగవంతుడు'. జి.జి.విహారి దర్శకుడు. రవి పనస నిర్మాత. పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం ఈ సినిమా నుంచి 'శరణమన్న శరణం' అనే పాటను విడుదల చేశారు. మేడే సందర్భంగా శ్రామిక శక్తిని గౌరవిస్తూ ఈ పాటను రూపొందించారు. హాయ్ కేపీ స్వరపరచిన ఈ పాటను కుమార వాగ్దేవి ఆలపించారు. శ్రామికులు ఆరాధించే గ్రామ దేవతలను భక్తిపూర్వకంగా స్మరిస్తూ, సబ్బండ కులాల శ్రమజీవుల గుండెచప్పుడుగా ఈ పాట ఆకట్టుకుంటుందని, మట్టి మనుషులను కంటికి రెప్పలా కాపాడే దేవతలకు వందనమిదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: రాజ్ తోట, సంగీతం: హాయ్ కేపీ, కథ, దర్శకత్వం: జీజీ విహారి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com